క్లుప్తంగా

పిల్లలు బడిలో ఉండేలా చర్యలు



మాట్లాడుతున్న మురగేశన్‌రెడ్డి

పుత్తూరు రూరల్ : పిల్లలు తప్పనిసరిగా బడిలో ఉండేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని న్యాయవాది ఎస్.మురగేశన్‌రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక మెయిన్ స్కూల్‌లో వీధి బాలల నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. మురగేశన్‌రెడ్డి మాట్లాడుతూ నిరక్షరాస్యులు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. 14 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్రమణ్యంఆచ్చారి, సీఆర్పీ అరుణశ్రీ, వాసు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

పాలసముద్రం: మండలంలోని బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ఎంఈఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం ఎమ్మార్సీ భవనంలో సచివాలయ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, సీఆర్పీలకు ఆయన వెబ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.బడిబయట పిల్లలను గుర్తించి వెంటనే బడిలో చేర్పించాలని తెలిపారు. సీఆర్పీ శరవణ, మునిరాజ్, మహాలక్ష్మి పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పుత్తూరు రూరల్ : క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన గేట్‌పుత్తూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం అభినందన సభ నిర్వహించారు. రాష్ట్ర స్థాయి రోల్‌బాల్ పోటీల్లో సత్తా చాటిన పి.నిరంజన్‌కుమార్, ఎన్వీ భరత్, వాలీబాల్ రాష్ట్ర జట్టుకు ఎంపికైన ఎం.మేఘన, ఖోఖో జట్టుకు ఎంపికైన బి.లక్ష్మిని అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవి, పీడీ జయదేవ్ పాల్గొన్నారు.

ఘనంగా కేజే కుమార్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న కేజే కుమార్

తిరుపతి : గుంతకల్లు నియోజకవర్గ పరిశీలకులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టిన రోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉదయం టవర్‌క్లాక్ సెంటర్‌కు చేరుకున్న ఆయన మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలదండలువేసి నివాళులర్పించారు. అనంతరం ఏజేస్ మహల్‌లో కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు అందించారు. అనంతరం కేజేకే ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఆటో డ్రైవర్లకు యూనిఫాం వితరణగా అందజేశారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఏరియా ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు అందించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు దుశ్శాలువలతో, పూలమాలలతో ఆయనను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కేజే శాంతి, జ్యోతిబాపూలే ఫౌండేషన్ చైర్మన్ తులసీరామ్, నెడుంజేలియన్, మధన్‌కుమార్, ఫజుల్‌బాయ్, ముబా, కరీముల్లా, చంద్రశేఖర్, వెంకటేశ్, గౌడ సంఘం నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేయాలి

శ్రీరంగరాజుపురం: పాడిపశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు, మేకలు, గొర్రెలకు సకాలంలో నట్టల నివారణ మందు మేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటాయని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. మంగళవారం పశువైద్యశాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. పుత్తూరు డీడీ గోవిందయ్య, ఏవీహెచ్(ఏడీ) ఉమామహేశ్వరి, జేడీ రాఘవులు, చిత్తూరు ఏడీ చంద్రశేఖర్, పశువైద్యాధికారి శ్రీవిద్య, ఆర్‌ఎల్‌యూలు నీలావతి, ధర్మారావు పాల్గొన్నారు.

56 మందికి జరిమానా

తిరుపతి లీగల్ : తిరుపతిలో మద్యం తాగి వాహనాలు నడపడం, పబ్లిక్‌స్థలంలో డబ్బు పెట్టి పేకాట ఆడడం, ఇతర నేరాలకు పాల్పడిన 56 మందికి రూ.39,620 జరిమానా విధిస్తూ తిరుపతి మొదటి అదనపు జూనియర్ సివిల్‌జడ్జి సుబ్బలక్ష్మి మంగళవారం తీర్పు చెప్పారు. తిరుపతి ట్రాఫిక్, ఎస్వీయూ, వెస్ట్, ఈస్ట్, అలిపిరి స్టేషన్ల పోలీసులు నేరాలకు పాల్పడిన 56 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు.

గడప గడపలో ప్రజాదరణ

- డిప్యూటీ సీఎం నారాయణస్వామి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

గంగాధరనెల్లూరు: జగనన్న ప్రభుత్వానికి గడప గడపలో అపూర్వ ప్రజాదరణ లభిస్తోందని డిప్యూటీ సీఎం కె.నారాయణస్వామి అన్నారు. మండలంలోని మిట్ట ఎస్సీకాలనీ, బట్టుకండిగ, ఎల్లమరాజుపల్లి, కనికలమ్మగుట్ట కాలనీ, పెద్దకాల్వ గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఏమి కావాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి ఉండేదన్నారు. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. జగనన్న వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి ప్రజలకు ఇంటి వద్దనే పారదర్శక పాలన అందించి పేదల పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. కులాలు, మతాలు, పార్టీల కతీతంగా అర్హులందరికిఈ సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు శ్మశాన స్థలాలు కేటాయించాలని ప్రభుత్వం ప్రత్యేక జీఓ జారీ చేసిందన్నారు. దీనిని తప్పక అమలు చేయాలని తహసీల్దారును ఆదేశించారు. ప్రతి బిడ్డను ఉన్నత చదువుల్ని చదివించాలనే ఉద్దేశంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను మళ్లీ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ అనితారెడ్డి, మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం, ఎంపీటీసీ దుర్వాసులు యాదవ్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గుణశేఖర్‌రెడ్డి, నేతలు చిన్నమరెడ్డి, సురేంద్రరెడ్డి, భాస్కర్‌రెడ్డి, పెద్దారెడ్డి, కేశవులురెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, ఆలీషేర్‌ఖాన్, రవీంద్రారెడ్డి, మహిమదాస్, ఎంపీడీఓ శ్రీదేవి, తహసీల్దారు ఇన్బనాథన్, హౌసింగ్ ఏఈ శ్రీధర్, విద్యుత్‌శాఖ ఏఈ రాజా పాల్గొన్నారు.

నేడు డిప్యూటీ సీఎం పర్యటన

వెదురుకుప్పం: మండలంలోని పెరుమాళ్లపల్లె సచివాలయ పరిధిలో బుధవారం డిప్యూటీ సీఎం కె. నారాయణస్వామి పర్యటిస్తున్నట్లు ఎంపీడీఓ సుధాకరరావు మంగళవారం తెలిపారు. మారేపల్లె దళితవాడలో మంగళవారం ఉదయం 8 గంటలకు నిర్వహించే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని పేర్కొన్నారు.

శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం



జక్కిదొనలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నేతలు

వెదురుకుప్పం: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జక్కిదొన గ్రామ సచివాలయ పరిధిలో పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. అనంతరం నల్లవెంగనపల్లె, దేవరగుడిపల్లె, బొమ్మయ్యపల్లె, ఆళ్లమడుగు గామ సచివాలయ పరిధిలో పర్యటించి పోస్టర్లు ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు వెంకటరమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, గాండ్ల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేలిపాటి పురుషోత్తం, సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, కృపాలక్ష్మి, చెంగల్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టె సుబ్రమణ్యం, మండల పార్టీ అధ్యక్షుడు పేట ధనంజయరెడ్డి, ఎంపీటీసీ భాస్కర్, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, సర్పంచ్‌లు పుష్ప, కావేరి, ఆశీర్వాదం, గోవిందయ్య, రాణెమ్మ, రామచంద్రారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శివాజి పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలపై శ్రద్ధ పెట్టాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ బాబు

పాలసముద్రం: మండల పరిధిలోని సచివాలయాల్లో ప్రజల నుంచి వస్తున్న రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని తహసీల్దార్ బాబు తెలిపారు. మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో ఆయన రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులు సక్రమంగా అందాయో లేదో చూడాల్సిన బాధ్యత సంబంధిత వీఆర్‌ఓలపై ఉందని తెలిపారు. డిప్యూటి తహసీల్దార్ మధుబాబు, ఆర్‌ఐ కిశోర్, వీఆర్‌ఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

కుష్టు నిర్మూలనపై అవగాహన



ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రధానోపాధ్యాయుడు కుప్పరాజు

నగరి : స్థానిక మండల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం కుష్టువ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు కుప్పరాజు మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు, చికిత్స విధానాలను వివరించారు. కుష్టు వ్యాప్తిని అరికట్టేందుకు కట్టుబడి ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు హసేనమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ కరిమా, ఉపాధ్యాయులు వనజ, రేవతి, ఏఎన్‌ఎం ప్రమీల, ఆశా కార్యకర్త పవిత్ర పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై ఆందోళన వద్దు



ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్యసిబ్బంది

పాలసముద్రం: కుష్టు వ్యాధిని ప్రథమ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేమవచ్చని ఆందోళన పడాల్సిన అవసరం లేదని పీహెచ్‌సీ వైద్యులు మోహన్ క్రిష్ణ తెలిపారు.మంగళవారం పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి కుష్టు వ్యాధి సర్వేపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. సీహెచ్‌ఓ జ్ఞానశేఖర్, సూపర్‌వైజర్ సునీల, మురళి, ఏఎన్‌ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు పుష్కర కుంభాభిషేకం



కుంభాభిషేకానికి సిద్ధమైన విజయగణపతి ఆలయం



ఆర్థికసాయం అందిస్తున్న రామ్‌ప్రసాద్ రెడ్డి

నగరి : మండలంలోని కావేటిపురం గ్రామంలోని శ్రీ విజయగణపతి ఆలయంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు పుష్కర కుంభాభిషేక మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ నెల 3వ తేదీన వేద పారాయణం, గోపూజలో పుష్కర కుంభాభిషేక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఆలయ ధర్మకర్త ఎ.రామకృష్ణ తెలిపారు. ఈ నెల 5వ తేదీన మహాకుంభాభిషేకం, మూలవిరాట్‌కు మహా సంప్రోక్షణ, శ్రీ విజయగణపతి దర్శనం కార్యక్రమాలు ఉంటాయన్నారు. పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

కుంభాభిషేకానికి విరాళం

మండలంలోని బుగ్గఅగ్రహారం గ్రామ ప్రజల చిరకాల కోరిక మేరకు గ్రామ దేవత శ్రీ మాతమ్మ ఆలయ కుంభాభిషేక మహోత్సవానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి తన చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.50 వేలు ఆర్థికసాయం అందజేశారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సోదరుడు రాంప్రసాద్ రెడ్డి ఆర్థిక సాయాన్ని గ్రామస్తులకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రవికుమార్, ఉపసర్పంచ్ నిర్మల, వెంకటరెడ్డి, కుమారస్వామి, సత్య, శివయ్య పాల్గొన్నారు.

నోరు అదుపులో పెట్టుకో

పాలసముద్రం: చీప్ లిక్కర్ చిట్టిబాబు నోరు అదుపులో పెట్టుకో, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తగిన బుద్ధి చెపుతామని జిల్లా ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు మణి మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మణి మాట్లాడుతూ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బి.చిట్టిబాబు నాయుడు పెద్ద ఎత్తున దళితుల భూములను కబ్జా చేసి రిసార్ట్ నిర్మించిన నీచమైన చరిత్ర నీదే అని అన్నారు. జెడ్పీటీసీగా నీవు ఉన్నప్పుడు ఏదైనా అభివృద్ధి పనులు గురించి ఆలోచించావా అని ఎద్దేవా చేశారు. జగనన్న ప్రభుత్వంలో దళితులు ఆర్థికంగా ఎదుగుతుంటే ఓర్వలేని నీవు వారి మధ్య చిచ్చు పెట్టి ఎమ్మెల్యే టికెట్ ఇప్పిస్తానని నమ్మబలికి వారి నుంచి ఆర్థికంగా దండుకుంటూ లబ్ధిపొందుతున్న చరిత్ర నీది అని అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఎక్కవ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే ఓర్వలేని మీరు డిప్యూటీ సీఎంపై అనుచిత వ్యాఖ్యలతో మాట్లాడడం తగదు అన్నారు. ఇప్పటికైనా అభివృద్ధి పనులకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారన్నారు. జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుప్పయ్య, నేతలు జనార్దన్, తయ్యూరు బాబు, మహేష్, అమృతరాజ్, యుగంధర్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలు సాగుచేయండి



రాగిపంటను పరిశీలిస్తున్న గోపాల్

గుడిపాల: చిరుధాన్యాలను సాగుచేయాలని వ్యవసాయశాఖ డెప్యూటీ డైరెక్టర్ గోపాల్ అన్నారు. మంగళవారం చిత్తపారలో రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవంగా ప్రకటించిందన్నారు. వరి సాగు తగ్గించి, తక్కువ ఖర్చుతో చిరుధాన్యాలైన సజ్జలు, కొర్రలు, రాగులు, ఊదలు మొదలగు వాటిని సాగు చేయాలని సూచించారు. అంతేకాకుండా వీటిని చీడపీడలు కూడా ఆశించవచ్చన్నారు. చిరుధాన్యాల సాగుతో ఆదాయం కూడా అధికంగా పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏడీఏలు నాగపద్మిణి, లక్ష్మీప్రసన్న, వ్యవసాయాధికారి మాధవి, వ్యవసాయ సహాయకులు నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగు ఉత్తమం



ముడియూరులో చిరుధాన్యాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న డీడీఏ వెంకటేశులు

పిచ్చాటూరు: చిరుధాన్యాలు సాగు చేయడం రైతులకు ఉత్తమమని డీడీఏ వెంకటేశులు అన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవం పురస్కరించుకుని చిరుధాన్యాల సాగుపై మంగళవారం మండలంలోని ముడియూరు రైతుభరోసా కేంద్రంలో రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా డీడీఏ మాట్లాడారు. సజ్జ సాగు చేసిన రైతులకు హెక్టార్‌కు విత్తనశుద్ధి మందులతో పాటు ఇతర పురుగు మందులు ప్రభుత్వం ఉచితంగా ఇస్తోందన్నారు. ఒక ఎకరం వరి పండించే నీటితో నాలుగు ఎకరాలు చిరుధాన్యాలు పండించవచ్చన్నారు. సత్యవేడు ఏడీ రమేష్ రెడ్డి మాట్లాడుతూ మే, జూన్‌లో చిరుధాన్యాలు సాగు చేస్తే ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. చిరుధాన్యాల్లో పీచు పదార్థాలు ఎక్కువ ఉంటాయని, ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. అనంతరం పులిం గుంట విద్యార్థులతో కలిసి చిరుధాన్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓలు సంజీవ రెడ్డి, శ్రీను, ఎంపీఎస్ వేణుగోపాల్, సుధ, కేవీకే శాస్త్రవేత్త దివ్య, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నిందితులకు రిమాండ్

తిరుపతి లీగల్ : రెండువేర్వేరు చోరీ కేసుల్లో ముగ్గురు నిందితులకు రిమాండ్ విధిస్తూ తిరుపతి ఒకటి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జిలు రిమాండ్ విధిస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. గాజులమండ్యం పోలీసు స్టేషన్ పరిధిలో జనవరి 19వ తేదీ గాజులమండ్యం హరిజనవాడ, పంచాయతీ పరిధిలో వ్యవసాయ భూముల వద్ద ఏర్పాటు చేసిన ఏపీఎస్పీడీసీఎల్ ట్రాన్స్‌ఫార్మర్లను పగులకొట్టి అందులోని రాగి వైర్లను చోరీ చేస్తున్న కేసులో వడమాలపేట మండలం బ్రాహ్మణపట్టు కాయంపేటకు చెందిన పి.మురళికి ఈనెల 14వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి మొదటి అదనపు జూనియర్ సివిల్‌జడ్జి పవన్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. గాజులమండ్యం పోలీసులు నిందితుడు మురళిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. అదేవిధంగా తిరుమల పీఏసీ–2లో కర్ణాటకకు చెందిన ఓ భక్తుడి సెల్‌ఫోన్‌ను అపహరించిన కేసులో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ పాంతమూరు భవానీపురానికి చెందిన ఎం.భారతీకృష్ణ, జి.సతీష్‌కు ఈనెల 14వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి రెండవ అదనపు జూనియర్‌సవిల్ జడ్జి పల్లపోలు కోటేశ్వరరావు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. తిరుమల టూటౌన్ పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

నట్టింటికే సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి ఆర్‌కే రోజా

- మంత్రి ఆర్‌కే రోజా

నింద్ర : మహానేత వైఎస్సార్ పాలనలో గ్రామీణ ప్రజల చెంతకే విచ్చేసిన పాలన మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి జగనన్న పాలనలో మరో అడుగు ముందుకేసి ప్రజల నట్టింటి వరకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. మండలంలోని కావనూరు, పీఏస్ కండ్రిగ సచివాలయ పరిధిలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులు ఆమెకు హారతులు ఇచ్చి గజమాలలు వేసి స్వాగతం పలికారు. అవ్వా బాగున్నావా? తాతా .. పెన్షన్ వస్తోందా? ఏమైనా ఇబ్బందులున్నాయా? అమ్మా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? బాబూ పాఠశాలల్లో విద్యాబోధన ఎలా ఉంది? అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ.. వారు తెలిపిన సమస్యలపై అధికారులను ప్రశ్నిస్తూ ముందుకు సాగారు. ప్రతి ఇంటింటికీ వెళ్లి వారికి ప్రభుత్వం ద్వారా అందిన సాయాన్ని తెలిపే బుక్‌లెట్లను అందజేశారు. ప్రజలు సూచించిన సమస్యలకు సంబంధిత అధికారుల ద్వారా పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలు అర్హులకు అందుతున్నాయని వారి నట్టింటి వద్దకే సంక్షేమం వెతుక్కుంటూ వెళుతోందన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందిస్తూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందరి అభిమానాన్ని పొందారన్నారు. సుపరిపాలన అందిస్తున్న సీఎంను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, తహసీల్దార్ అమరేంద్రబాబు, ఎంపీడీఓ వేణు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్, కోఆప్షన్ సభ్యులు అనిల్, మాజీసర్పంచ్ రామచంద్రయ్య, ఎంపీటీసీ విజేష్, ఆర్బీకే చైర్మన్ వీరయ్య నాయుడు, మహేష్, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, డైరెక్టర్ రామచంద్రయ్య, మండల కన్వీనర్ వేణురాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దామోదరం, లక్ష్మీపతి, మహేష్, పలువురు పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నేడు మంత్రి రోజా పర్యటన

నగరి : నియోజకవర్గంలో బుధవారం నిర్వహించే పలు కార్యక్రమాల్లో మంత్రి ఆర్కే రోజా పాల్గొనున్నారు. ఉదయం 11 గంటలకు నగరిలో మంత్రి తన క్యాంపు కార్యాలయంలో నగరి మున్సిపాలిటీకి సంబంధించిన జగనన్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, రాష్ట్ర బోర్డు డైరెక్టర్లు, కోఆప్షన్ సభ్యులు, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లతో సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు విజయపురం మండలం కేవీ పురం సచివాలయం పరిధిలోని ఎం.అగరం, ఎం.అగరం దళితవాడ గ్రామాల్లో జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

వెదురుకుప్పం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని ఎంపీడీఓ సుధాకరరావు అన్నారు. మంగళవారం పెరుమాళ్లపల్లె గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్బీకేల ద్వారా రైతులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. గ్రామ వలంటీర్లు తమ పరిధిలో ఉన్న సమస్యల గుర్తించి వాటి పరిష్కారానికి కృషిచేయాలన్నారు. అనంతరం సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు సూచనలు సలహాలు అందించారు. సర్పంచ్‌లు శశికుమారి, బాబు, నాయకులు షణ్ముగరెడ్డి పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగంపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న గ్యాస్ ఏజెన్సీ బృందం

కార్వేటినగరం: గ్యాస్ వినియోగంపై ప్రజలకు అవగాహన అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయులురెడ్డి అన్నారు. మంగళవారం కామర్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ జే.బాబు ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇళ్లలో వినియోగించే గ్యాస్ సిలిండర్ వినియోగంపై అవగాహన కల్పించడానికి స్థానిక సత్యసాయి ఇండియన్ గ్యాస్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. అనంతరం ప్రమాదం జరక్కుండా గ్యాస్ సిలిండర్‌ను వినియోగించే విధానాన్ని క్షుణ్ణంగా వివరించారు. గ్యాస్ ఏజెన్సీ బృందం తులసీరామ్, ధనంజయులు, బాబు,గజేంద్ర, భాస్కర్ పాల్గొన్నారు.

జిల్లా మహాసభల కరపత్రాల విడుదల



కరపత్రాలు చూపుతున్న ఆశాకార్యకర్తలు

నగరి : ఆశా కార్యకర్తలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య అన్నారు. మంగళవారం ఆశా కార్మికుల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కోదండయ్య మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కిందిస్థాయి వరకు తీసుకెళ్లి ప్రజల ఆరోగ్య సంక్షేమమే ప్రధానంగా పనిచేస్తున్న ఆశా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగరి పట్టణ గౌరవ అధ్యక్షుడు వేలన్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చందామర్రై, నాయకులు విజయలక్ష్మి, హంస, అరుణ, మాణిక్యమ్మ, పుష్ప, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి సాగు పుడమికి మేలు

- రైతు సాధికార సంస్థ రాష్ట్ర కో–ఆర్డినేటర్ కర్నాటి ప్రభాకర్ రెడ్డి



మామిడిపూతను పరిశీలిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

నారాయణవనం: ప్రకృతి వ్యవసాయంతో భూమిని కాపాడుతూ, ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకునే అవకాశం ఉంటుందని రైతు సాధికార సంస్థ రాష్ట్ర కో–ఆర్డినేటర్ కర్నాటి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణవనం, వడమాలపేటలలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను ఆయన పరిశీలించారు. మండలంలోని అరణ్యంకండ్రిగ ఆర్బీకేలో రైతులు, ప్రకృతి వ్యవసాయ రైతులతో మాట్లాడారు. పెరుగుతున్న జనాభాకు సరిపడా ఆహార ఉత్పత్తి కావడం లేదన్నారు. రసాయన ఎరువులను విచక్షణారహితంగా వినియోగించడంతో భూ క్షామం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. రసాయనరహిత ప్రకృతి వ్యవసాయంతో భూసారాన్ని శక్తివంతంగా మార్చి, అత్యధిక పోషకాలతో కూడిన దిగుబడులను పొందవచ్చునని చెప్పారు. సంపూర్ణ సేంద్రియ వ్యవసాయ పద్ధతులతో గోమూత్రం, గోపేడ నుంచి ఘన, ద్రవ జీవామృతాలతో విత్తనశుద్ధి, నవధాన్యాల పచ్చరొట్ట, వానపాములు, మిత్ర పురుగుల ద్వారా భూసారంతో పాటు కర్బనీకరణ పెరిగి వేపాకులు, స్థానిక వనరులతో ఘన, ద్రవ జీవామృతం, బీజామృతం, నీమాస్త్రం, అగ్నిస్త్రం, బ్రహ్మాస్త్రం, పంచగవ్యల సాగుతో నేలలో జీవ పదార్థం, భూసారం పెరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయంతో భూమి, మానవాళి ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని రక్షిస్తుందన్న నినాదంతో రైతుల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మాత్రమే టీటీడీ కొనుగోలుకు ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉంటుందని అన్నారు.

ప్రకృతి సాగు క్షేత్రాల సందర్శన

అంతకు ముందు మాజీ ఎంపీపీ సుదర్శనరెడ్డి ప్రకృతి సాగు క్షేత్రాలను ఆయన సందర్శించారు. దశపర్ణి కషాయ పిచ్చికారితో ఏపుగా పూసిన పూతలతో నిండిన మామిడి తోటను పరిశీలించి, యాజమాన్య పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి సాగుకు అధికంగా వినియోగించే నల్లబెల్లంపై ఆంక్షలతో ఇబ్బందులు పడుతున్నామని సుదర్శనరెడ్డి అన్నారు. ప్రకృతి సాగు ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యంతో పాటు, సూక్ష్మ పోషకాలను 50 శాతం సబ్సిడీతో అందివ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభాకర్‌రెడ్డితో పాటు సాధికార సంస్థ జిల్లా మేనేజర్ మునిరత్నం, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, అరణ్యకండ్రిగ ఉపసర్పంచ్ మురళి, ప్రకృతి వ్యవసాయ ఇన్‌స్ట్రక్టర్లు మోహన్‌రాజు, మల్లికార్జున, నీలమ్మ, యూనిట్ ఇన్‌చార్జి భూపతి, క్షేత్ర స్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.